వైభవంగా సంగమేశ్వరుని రావణసేవ ఉత్సవం

సంగం ఏప్రిల్ 10 ప్రభాతవార్త సంగంమేశ్వరుని బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు రావణాసేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.బాజీభజంత్రీల మధ్య స్వామి వారి రావణాసేవ ఉత్సవం కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు గోపాలకృష్ణమూర్తి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమాలను ఆలయ ఇఒ ప్రసాద్.చైర్మన్ పెరుమాళ్ల రవి పరిశీలించారు.

జగనన్న విద్యాకానుక సామాగ్రిపర్వాటుకు గదుల పరిశీలన

వింజమూరు, ఏప్రిల్10ప్రభాతవార్త: వింజమూరు మండలానికి ప్రభుత్వం విద్యార్థులకు మంజూరు చేసిన జగనన్న విద్యాకానుక కిట్‌లను భద్రపరిచేందుకు అవసరమైన గదులను సోమవారం ఆర్‌జెడి సుబ్బారావు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు మండలంలో జరుగుతున్న ఓపెన్ టెన్త్ పరిక్షలనుపరిశీలించారన్నారు. మండలానికి సరఫరా అయ్యే జగనన్న విద్యాకానుక కిట్‌లను భద్రపరిచేందుకు 4తరగతి గదులను పరిశీలించారు. ప్రభుత్వం నుండి సరఫరా అయ్యే సామాగ్రిని భద్రపరచి 2022-23కు సంబంధించిన విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, బూట్లు, పుస్తకాలు, టై తదితర విద్యాసామాగ్రిని భద్రపరిచే గదులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం సి.హెచ్.మాలకొండయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వై.మౌనికారెడ్డి , ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులురెడ్డి, డేటా ఎంట్రీ ఆపరేటర్ ధర్మారెడ్డి , సిఆర్‌పి ఎస్.కె.జలీలు, హజరత్‌రెడ్డి, ఐఇఆర్‌టి జె.మధు, ఎస్.కె.బాషా , పిటిఎ మాచర్ల, మెసెంజర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జగన్ జలగలా ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నాడు

నెల్లూరు ఏప్రిల్ 10, ప్రభాతవార్త-వైద్యం వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జగన్ రైతుల రక్తాన్ని ఒక జలగలా పీల్చేస్తున్నాడని అందుకు నిదర్శనం విద్యుత్ చార్జీలను పెంచడమేనని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తారు. సోమవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న జిల్లా కేంద్ర విద్యుత్ భవన్ కార్యాలయం ఎదుట పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఆయన పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్ భవన్‌లో లోపల నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతుల మెడకు ఉరితాళ్ళు బిగించినట్టేనని, రాష్ట్రంలో అసలు వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకే మోటార్లకు మీటర్లు బిగిస్తూ మీటర్లపై దోచుకునేందుకు జగన్ సిద్ధమయ్యాడని అది ఇప్పుడు మరోసారి రుజువైందన్నారు. ఇప్పటికే ఏడోసారి విద్యుత్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. ఏపీలో రైతులు వ్యవసాయం చేయకుండా ఉండేందుకే వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచేశాడన్నారు. బస్‌చార్జీలు, నిత్యావసర సరుకులు, పన్నుల రూపంలో రాష్ట్ర ప్రజలపై తీరని భారాన్ని మోపుతూ ఒక జలగలా జగన్ ప్రజల రక్తాన్ని తాగేస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ టీడీపీ విద్యుత్ చార్జీలపై బాదుడే బాదుడు అని ప్రతి ఎన్నికల ప్రచారంలో చెప్పారని, తాను అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలను పెంచనని చెప్పి కరోనా వల్ల ప్రజలు కష్టాలు పడుతున్నారని కూడా చూడకుండా రూ.17వేల కోట్ల 93లక్షల అధిక భారాన్ని ప్రజలపై మోపాడని అబ్దుల్ విరుచుకుపడ్డారు. 2020 ఫిబ్రవరిలో 500యూనిట్లు దాటిన వారిపై 90పైసలు చార్జీల పెంపు 1300 కోట్ల రూపాయలు, మే నెలలో స్లాబుల మార్పుతో రూ.1500కోట్లు, ఏప్రిల్‌లో కిలో వాట్‌కు 10 రూపాయలు పెంచి 2542 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. ఐదు ఏళ్ళ వెనుక వాడిన బిల్లులను తీసుకుని వచ్చి 2014 నుండి 2019 వరకు ట్రూఅవ్ చార్జీస్ పేరుతో రూ.3669కోట్లు ప్రజలపై భారం మోపారని విమర్శించారు. రాబోవు మే నెలలో యూనిట్‌కు 40పైసలు పెంచి జగన్ క్షమించరాని పాపాలు చేస్తున్నాడన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని రైతు పండించని పంటను అమ్ముకునే పరిస్థితులు లేవని, అన్నింటినీ పక్కనపెట్టి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోతున్నారని, పది రాష్ట్రాల్లో తిరస్కరించిన వాటిని ఏపీలో అమలు చేస్తున్నారని అజీజ్ మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లో ఒక మీటరు బిగించడానికి 1800రూపాయలు ఖర్చు అవుతుంటే ఏపీలో మాత్రం రూ.30వేలు వసూలు చేస్తున్నారని, తద్వారా రూ.13వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని వివరించారు. విద్యుత్ కోతలతో ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టడానికి ఏ పరిశ్రమ ముందుకు రావడం లేదని దుయ్యబట్టారు. ఆదాయంలో ఉన్న దామోదరం సంజీవయ్య పవర్ ప్లాంటుని అదానికి అంటగడితే చార్జీలు ఎలా తగ్గుతాయని ప్రశ్నించాడు. ప్రజలపై భారం పడుతుందన్న ఆలోచన కూడా లేకుండా బాదుడే బాదుడు అన్న చందంగా వ్యవహరిస్తున్నాడని, రాష్ట్రంలో కొద్ది శాతం మందికి ఉచితాలు ఇచ్చి వారందరూ జగన్‌కి ఓటు వేస్తారన్న అపోహలో ఉన్నారని అన్నారు. ప్రజాధనాన్ని ప్రజలకే పంచుతున్నారని తన సొంత సంస్థలు సాక్షి, భారతి సిమెంటు నుంచి పంచడంలేదని ఉచితాలను చూసి ఎవరూ జగన్‌కి ఓటు వేసే పరిస్థితులు ఉండవన్నారు. రాబోవు రోజుల్లో చంద్రబాబునాయుడు సీఎం అయితేనే ప్రజలు ప్రశాంతంగా ఉండగలరన్నారు. త్వరలోనే జగన్‌కి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ నిరసనలో దొడ్డపనేని.రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, సాబిర్‌ఖాన్, మేకల నరేంద్రరెడ్డి, ఊరందూరు.సురేంద్రబాబు, సారంగం.గున్నయ్య, కనపర్తి.గంగాధర్, పనబాక.భూలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

అనుమతి లేదని గ్రావెల్ తవ్వకాలు నిలిపివేత

వింజమూరు,ఏప్రిల్10ప్రభాతవార్త: వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు నుండి నేషనల్ హైవే రహదారి నిర్మాణానికి అవసరమైన గ్రావెల్‌ను సరఫరా చేస్తున్న వాహనాలను సోమవారం వింజమూరు ఇరిగేషన్ సెక్షన్-1 ఎఇ వైష్ణవి నిలిపివేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ రహదారి నిర్మాణదారులు అనుమతులు పొందకుండా అక్రమంగా ప్రభుత్వ చెరువుల్లో భారీ వాహనాలతో భారీ మిషన్‌లతో మట్టిని తరలిస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే సంఘటనా స్థలానికి వెళ్ళి గ్రావెల్ తవ్వకాలను నిలిపివేశారన్నారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. అయినప్పటికీ టిప్పరు డ్రైవర్లు లెక్కచేయకుండా గ్రావెల్ తీసుకెళ్ళారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

కమీషన్ల కోసం కక్కుర్తి?

కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు వారు ప్రతి రోజూ చేపట్టే విధి నిర్వహణలో మరింత అంకితభావం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తకు నెలకు రూ.500లను ప్రోత్సాహకంగా అందజేస్తోంది. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పోషణ్ టేకర్ యాప్‌లో విద్యార్థుల అటెండెన్స్ , గృహ సందర్శన, నెలకు ఒక పర్యాయం బరువులు, ఇటువంటి వాటిని సక్రమంగా పారదర్శకంగా నిర్వహించే అంగన్‌వాడీ కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేస్తుంది. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం మూడు పర్యాయాలుగా ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తకు 10,500 నగదును వారి వారి ఖాతాల్లో జమ చేసింది. వీటిపై జిల్లాలోని పలు ప్రాజెక్టుల్లో పనిచేసే సీడీపీవోలు, ఏసీడీపీవోలు, సూపర్‌వైజర్ల కన్ను పడింది. జిల్లా వ్యాప్తంగా 14 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటికి సంబంధించి 2934 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల వీరందరికీ కేంద్ర ప్రభుత్వం మూడు దఫాలుగా 30 లక్షల మేర నిధులను వారి వారి ఖాతాలో జమచేసింది. దీంతో జిల్లాలోని పలు ప్రాజెక్టుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులు అంగన్‌వాడీ కార్యకర్తల ఖాతాల్లో జమ కావడంతో ఇప్పటికే పలు

- కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహక నిధుల్లో కమీషన్ కోసం ఆరాటం
- జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులో ఇదీ సంగతి

ప్రాజెక్టుల్లో ఏసీడీపీవోలు, సూపర్‌వైజర్లు వారికి అనుకూలంగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలతో ఈ కమీషన్ వ్యవహారం చర్చించారు.

- 10 శాతం కమీషన్ ఇవ్వాలి

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం వారిలో సామర్థ్యాన్ని మరింత పెంపుదల చేసేందుకు మూడు దఫాలుగా 10,500 నగదును వారి వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ నేపథ్యంలో సీడీపీవోలు, ఏసీడీపీవోలు, సూపర్‌వైజర్లు ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్త నుంచి 10 శాతం కమీషన్ ఇవ్వాలంటూ ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాజెక్టుల్లో చెప్పడం ప్రారంభించారు.

అయితే కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తలు మాత్రం మేము కష్టపడి పనిచేస్తే మీకెందుకు కమీషన్ ఇవ్వాలంటూ ఆవేదన పడుతున్నా.. కొన్ని ప్రాజెక్టుల్లో మాత్రం అంగన్‌వాడీ కార్యకర్తల్లో ఒకరిద్దరు సూపర్‌వైజర్లకు వెన్నుదండుగా ఉండి వారే నిధులు వసూలు చేసేలా చర్యలు చేపట్టారు. గతంలో కూడా కోవూరు ప్రాజెక్టులో పనిచేసి ఇటీవల పదోన్నతిపై వెళ్లిన ఓ సూపర్‌వైజర్ కూడా తాను పనిచేసే సెక్టార్ పరిధిలో ఒకరిద్దరు అంగన్‌వాడీ కార్యకర్తలను తన చెప్పుచేతల్లో పెట్టుకుని వారి ద్వారా ముడుపులను బాగా స్వీకరించినట్లు సమాచారం. ఈ మేరకు దానిపై కూడా సంబంధిత ఐసీడీఎస్ సీడీపీవో, పీడీకి లేఖలు కూడా రాసినా దానిపై ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. ప్రదానంగా అంగన్‌వాడీ కేంద్రాలపై గతంలో మాదిరిగా ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీ లేకపోవడంతో పలు ప్రాజెక్టుల్లో సూపర్‌వైజర్లదే ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పటికైనా ఈ విషయంలో జిల్లా అధికారులు దృష్టి సారించి ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉంది. తాము విధి నిర్వహణలో సక్రమంగా పనిచేస్తే కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రోత్సాహాన్ని కమీషన్ రూపంలో ఎందుకు ఇవ్వాలని కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తలు లోలోన బాధ పడుతునన్నా పైకి చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి సౌజన్యను ప్రభాతవార్త వివరణ కోరగా.. కమీషన్ విషయం తన దృష్టికి రాలేదని, ఈ విషయమై వెంటనే జిల్లాలోని సీడీపీవోలు, ఏసీడీపీవోలతో మాట్లాడతానని చెప్పడం కొసమెరుపు.

పోలీసు స్పందనకు వెల్లువెత్తిన అర్జీలు

నెల్లూరు క్రైమ్,ఏప్రిల్10,ప్రభాతవార్త:ప్రతి సోమవారంరోజు నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుంచి అర్జీదారులు బారులు తీరారు.అడిషనల్ ఎస్.పి హిమవతి ఆధ్వర్యంలో ఎ.ఆర్ అడిషనల్ ఎస్.పి,క్రైమ్ అడిషనల్ ఎస్.పి, డి.ఎస్.పిలు ఫిర్యాదు దారులనుండిఅర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతు అనదికారికంగ అధిక వడ్డీలు అశచూపి డబ్బులు తీసుకునే వాళ్ళను,మోసపూరితంగ ఎటువంటి అనుమతి లేకుండా చీటిలు వేసేవారినుండి ప్రజలు జాగ్రత్తగ వుండాలని తెలిపారు.అదికకట్నం,మహిళల వేదింపులుపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ సిబ్బందికి సూసించారు.సివిల్ కేసులలో న్యాయనిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే కేసులు నమోదుచేయాలని,వృద్యాప్యంలో వున్న తల్లి,దండ్రులనుబాధపెట్టే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయా సిబ్బందికి సూసించారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు భోజనసదుపాయాన్ని కల్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉన్నతాదికారులతోపాటు సబ్‌డివిజన్ పోలీస్ అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరణ

నెల్లూరు ఆర్బన్4,ఏప్రిల్10,ప్రభాతవార్త స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ పునరావృత్తం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఇంచార్జ్ కలెక్టర్ కూర్మనాథ్ అధికారులకు ఆదేశించారు.సోమవారం ఉదయం నెల్లూరు నగరం లోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ఇంచార్జి కలెక్టర్ రోణంకి కూర్మనాథ్.డిఆర్ఓ. వెంకట నారాయణమ్మతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు నిర్ణీత సమయంలో సమస్యను పరిష్కరించాలన్నారు.ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ రాకుండా సంతృప్తి స్థాయిలో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్కరించిన అర్జీలుమరలా వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను ఇలిపించి పరిష్కారం చేయగలిగినవి పరిష్కారం చేయాలన్నారు.లేనిపక్షంలో ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నామో స్పష్టంగా సంబంధించిన అర్జీదారులకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో చిరంజీవి,డిఆర్‌డిఓ ద్వామా,ఏపీఎంఐసీ,గృహనిర్మాణసంస్థపీడీలు సాంబశివరెడ్డి,వెంకటరావు,శ్రీనివాసులు,వెంకటదాసు,సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి,తదితర అధికారులుపాల్గొన్నారు.

జ్యోతిరావ్‌పూలే జయంతిని విజయవంతం చేయండి

నెల్లూరు టౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త:ఈనెల 11వతేది మంగళవారం ఉదయం జిల్లాలో నిర్వహించే మహాత్మా జ్యోతిరావ్‌పూలె 197వ జయంతి వేడుకలను సమిస్టి కృషితో విజయవంతం చేయాల్సిందిగ వెనెకబడిన తరగతుల సంక్షేమశాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిరావ్‌పూలే జయంతి వేడుకలను జరిపేందుకు ఎ.పి ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని అన్నారు.11వతేది ఉదయం 9గంటలకు జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని బాలాజినగర్ మినీబైపాస్‌రోడ్,విజయమహల్ గేట్ సెంటర్‌వద్దనున్న మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగ నివాళులు అర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.అనంతరం ఇక్కడినుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న తిక్కన సమావేశ మందిరంలో ఉదయం 10గంటలకు జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ పలువురు వివిద శాఖల జిల్లా అధికారులచే మహాత్మా జ్యోతిరావ్‌పూలే సేసిన సేవలను త్యాగాలను కొనియాడుతు ఘనంగ నివాళులు అర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని ప్రజాప్రతినిదులు,బి.సి సంఘాల నాయకులు అలాగే వివిద సంఘాల నాయకులు పెద్దఎత్తున ప్రజలు మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలతో ఘనంగ నివాళులు అర్పించవలసిందిగ ఆయన కోరారు.

జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన కె.సదారావు

నెల్లూరుఆర్బన్,ఏప్రిల్10,ప్రభాతవార్త జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారిగా కె.సదారావు సోమవారం పదవీ బాధ్యలు చేపట్టారు.ఇప్పటివరకు ఇంచార్జి డిఐపిఆర్ఓగా ఉన్నటువంటి ఎ.రమేష్ వద్ద నుండి చార్జ్ తీసుకున్నారు.అనంతరం రాష్ట్ర వ్యావసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడ సమాచార పౌర సంబంధాల శాఖ,కమీషనర్ వారి కార్యాలయంలో ఉప సంచాలకులుగా పనిచేస్తూ బదిలీపై నెల్లూరు డిఐపి ఆర్వోగా విధుల్లో చేరారు.ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ. మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకుమధ్య వారధిగా ఉండి ప్రభుత్వం పేద,బలహీన వర్గాల కోసంఅమలు చేస్తున్న నవరత్నాలు,అభివృద్ధి సంక్షేమ పథకాలు,గడపగడపకుమన ప్రభుత్వం తదితర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తామన్నారు.జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఐపిఆర్వోకు కార్యాలయ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పిఆర్ఓ రమేష్,ఏపీఆర్ఓ రవీంద్ర,పిఆర్వో వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు

నెల్లూరు ఆర్బన్,ఏప్రిల్10,ప్రభాతవార్త జిల్లా కలెక్టర్‌గా విశిష్ట సేవలందించిన ఏపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీపై వెళ్తున్న కెవిఎన్ చక్రధర్‌బాబును జిల్లా యంత్రాంగం తరుపున ఆదివారం సాయంత్రం స్థానిక శ్రీ వెంకటేశ్వర కస్తూరిభా కళాక్షేత్రంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడో ్కలు పలకడం జరిగింది.ఈ సందర్భంగా చక్రధర్‌బాబు మాట్లాడుతూ కోవిడ్ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని,రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని,వారి సారధ్యంలో మీ అందరి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేయడం జరుగిందని అన్నారు.

నెల్లూరు జిల్లా ఒక ప్రత్యేకమైన జిల్లా అని, గడిచిన 3సంవత్సరాల కాలంలో జిల్లాలో చేసిన పనులు గురించి అధికారులు చెబుతుంటే ఎంతో సంతృప్తినిఇచ్చిందన్నారు.ఈ రోజు జిల్లాను వీడి వెళుతుంటే బాధగా ఉన్నప్పటికీ,ఉద్యోగ నిర్వహణలో బదిలీ అనేది సర్వసాధారణమని అన్నారు.

నాకైతే ఎలా సహకారం అందించారో వచ్చే జిల్లా కలెక్టర్లకు అంతే సహకారం అందించి జిల్లాను ప్రగతి పథంలో నిలిపేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని చక్రధర్‌బాబు కోరారు.జిల్లా అధికారులు,ప్రజలు అందించిన ప్రేమానురాగాలు మరువలేనని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,రెవెన్యూ,ఎపిఎన్‌జిఓ సంఘాల ప్రతినిధులు,స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ విజయరావుకు ఘన వీడ్కోలు

నెల్లూరు క్రైమ్,ఏప్రిల్10,ప్రభాతవార్త:బదిలీపై వెళ్తున్న ఎస్.పి విజయరావుకు నగరంలోని పోలీస్ పేరడేగ్రౌండులో జిల్లా పోలీసులు ఘనంగ వీడ్కోలు కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగ విజయరావు మాట్లాడుతు నెల్లూరు జిల్లాలో 21నెలలు తాను పని చేశానని ఈసమయంలో తనకు ఎన్నో మధురానుబూతులు అందించిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా పోలీస్‌లోని అన్ని విభాగాలు సమర్థవంతంగ పనిచేయడంవల్లనే రాష్ట్రంలోనే జిల్లా పోలీసుకు అరుదైనగౌవరం దక్కిదని వివరించారు.పోలీస్‌శాఖలోని ఎ.ఆర్ విభాగం వెన్నెముఖలాంటిదని,హోంగార్డు స్థాయినుంచి ఎ.ఎస్.పి స్తాయివరకు అదికారులు విధి నిర్వహణలో నిక్కచ్చిగ పనిచేయడం తనకు చాలా సంతృప్తినిచ్చిందని తెలిపారు.పోలీస్ సిబ్బంది మాట్లాడుతు జిల్లాకు ఎంతోమంది పోలీస్ బాస్‌లు వస్తుంటారని వారందరిలోకూడా ఎస్.పి విజయరావుకు సిబ్బంది మనసులో ప్రత్యేక గౌరవం వుందని తెలిపారు.సిబ్బందిపట్ల ఎపుడుకూడా అభిమానం చూపించే విజయరావుబదిలీ అవడం కొంతబాధ కలిగించిన ఆయన మరెన్నో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని మనస్నూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.అనంతరం పోలీస్ పేరేడ్‌మైదానంనుండి పూలతో అలంకరించిన వాహనంతో జిల్లా ఎస్.పి క్యాంప్ కార్యాలయంవరకు పోలీస్ సిబ్బంది అందరూకూడా తాడుతోలాగి తమ అభిమానాన్ని ప్రదర్శించారు.ఈకార్యక్రమంలో పోలీస్ ఉన్నతాదికారులు అన్ని విభాగాల సిబ్బంది పోల్గొన్నారు.

శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావుపై చర్యలు చేపట్టాలి

కావలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త కావలి పట్టణ మున్సిపాల్టీ పరిధిలోని 4వ డివిజన్ శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావుపై చర్యలు చేపట్టాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యం లో కావలి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసులను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరి గిన కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, నాయకులు మధుసూదన్‌రావు, బి.కృ ష్ణయ్యలు మాట్లాడారు. ఈ శానిటరీ ఇన్స్‌పెక్టర్ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుంటే చర్యలు చేపట్టాలని ఇప్పటికి రెండు సార్లు ఫిర్యాదులు చేసినా ఈ అధికారిలో మార్పు రాలేదన్నారు. కార్మికులను వయసు పైబ డిందని పనిలోకి రావద్దని ఇబ్బందులు చేస్తున్నాడన్నారు. ఒక్కొక్క కార్మికులకు మూడున్నర లక్ష రూపాయలు బ్యాంక్ రుణాలు ఇప్పిస్తానని ప్రలోభాలకు గురిచేస్తున్నాడన్నారు. ఈ అధికారి బాటలో సచివాలయ కార్యదర్శి, 3వ డివిజన్‌లో మస్టర్ వేసే కె.ఏడుకొండలు కూడా పయనిస్తున్నాడన్నారు. కార్మికులను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ ఇద్దరిపై చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వ హిస్తామని హెచ్చరికలు చేశారు.

చుంచులూరులో జగనన్నే మా భవిష్యత్తు

మర్రిపాడు, ఏప్రిల్10ప్రభాతవార్త: మర్రిపాడు మండలం చుంచులూరు పంచాయతీ సచివాలయ పరిధిలోని చుంచులూరు ఎస్సీ కాలనీలో సచివాలయ కన్వీనర్ ఇందూరు విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం జగనన్నే మా భవి ష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్ళి జగనన్న అమలు చేస్తున్న పథకాలను వివరించి అర్హులైన వారికి అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇప్పటికే 98శాతం హామీలను నెరవేర్చారని, ప్రతి ఇంటికి వెళ్ళి బుక్‌లెట్, స్టిక్కర్ అందించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎల్లంరాజు కృష్ణంరాజు, గృహ సారధులు, చిన్ననరసయ్య, గుర్రయ్య, రమ్య, మధు, అంకయ్య, వనం నర్శింహులు,వాలంటీర్లు రాధాకృష్ణ, శ్రీను, శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట టి.డి.పి నిరసన

జలదంకి,ఏప్రిల్10,ప్రభాతవార్త:మండల తెలుగుదేశంపార్టీ సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టింది.ఆపార్టీ మండల ఆధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చి వై.సి.పి ప్రభుత్వానికి వ్యతిరేకంగ నినాదాలు చేశారు.పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని నినదించారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అదికారంలోకి వచ్చినప్పటినుంటి రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వారిని అన్ని విధాలఅదోగతిపాల్జేస్తున్నారిని ఆక్రోశించారు.సి.ఎం పాలనా కాలం నాలుగేళ్ళలో ఇప్పటికి ఎనిమిదిసార్లు చార్జీలుపెంచి రైతులనెత్తిన విపరీతభారం మోపాడని దుయ్య బట్టారు.మోటార్లకు మీటర్లు బిగిస్తామని కర్షకలోకాన్ని అభద్రతాభావంలోకి నెట్టివేశారని ఆరోపిం చా రు.వై.సి.పి బాదుడే బాదుడంటూ ఎలుగెత్తారు.అనంతరం డిమాం డ్లతో కూడిన వినతిపత్రాన్ని లైన్‌ఇన్స్ పెక్టర్ జనార్దన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో నేతలు కంచర్ల వినోద్,పచ్చా పెంచలనా యు డు,మాదిరెడ్డి సుబ్బారెడ్డి,ఉన్నం రవి,తిరుమలరెడ్డి పార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షుడు ఏగూరి రఘు,దశరధరామానాయుడు,స్వర్ణా కొండపనాయుడు,సుధీర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ టిడిపి ఆందోళన

కందుకూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి శ్రేణులుఆందోళకు దిగారు.ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స బ్‌స్టేషన్ల వద్ద ధర్నా చేశారు.సోమవారం కందుకూరు పట్టణంతోపాటు ఉలవపాడు, గుడ్లూ రు,లింగస ముద్రం,వలేటివారిపాలెం మండల కేంద్రాల్లో టిడిపి నేతలు,కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.కందుకూరులోని కోవూరు రోడ్డులో సబ్‌స్టేషన్‌వద్ద ఇంటూరి నాగేశ్వరరావు ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏడుసార్లు ఇప్పటివరకు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 17వేల కోట్ల రూపాయల భారం మోపారన్నారు.పేద,మధ్య తరగతి ప్రజలపై ట్రూఆఫ్ చార్జీల బాదుడు దారుణమన్నారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటులో భారీ స్కామ్ జరిగిందని నాగేశ్వరరావు విమర్శించారు.విద్యుత్ కొనుగోలు,పరికరాలలో వైసీపీ నేతలు జోరుగా కమీషన్లు తీసుకున్నారన్నారు.టిడిపి ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి చార్జీ కూడా పెంచలేదని గుర్తుచే శారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలపార్టీ అధ్యక్షులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు హాజరైయ్యారు.

టిడిపి హయాంలో ఒక్కరూపాయి చార్జీ కూడా పెంచలేదు

కందుకూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో విద్యుత్‌చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచకుండా నిరతరం విద్యుత్ సరఫరా చేశారని శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.సోమవారం ఆయన విద్యుత్ చార్జీలపెంపుదలపై మాట్లాడారు.టిడిపి హయాంలో చార్జీలు పెంచకపోగా ఇల్లు,పరిశ్రమలకు నిరంతర సరఫరా ఇచ్చినట్లు గుర్తుచేశారు.రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా ఇవ్వడంతో పాటు కనెక్షన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం వైసీపీప్రభుత్వ హయాంలో 7సార్లు చార్జీలు పెంచి వేలకోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపారన్నారు.చార్జీల పెంపుదలపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామని చెప్పారు.ప్రభుత్వం తక్షణమే రైతులకు స్మార్ట్ మీటర్లను పెట్టడం తొలగించాలని విజ్ఞప్తి చేశారు.మహారాష్ట్రలో ఒక్కొ మీటర్‌కు 18వేలు ఖర్చు చేస్తుంటే ఏపీలో 30వేల రూపాయలకు పైగా కేటాయించి కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు.ప్రస్తుతం పవర్‌హాలిడే ప్రకటించడం సిగ్గుచేటని ఎమె ల్సీ మండిపడ్డారు.యూనిట్ 4.75పై దొరుకుతుంటే ఏపీ ప్రభుత్వం 8.77పెట్టి కొంటున్నారని ఇదంతా స్కామ్ అని పేర్కొన్నారు.తక్షణమే విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

తహశీల్దార్ సురేష్‌బాబును కలిసిన సర్వే కామేశ్వరరావు

ముత్తుకూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త ముత్తుకూరు మండలతహశీల్దార్‌గా సురేష్‌బాబు రావడంతో సోమవారం మండల సర్వే కామేశ్వరరావు మార్యద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.మండలంలో జరుగుతున్న రీసర్వే భూముల సమస్యలు ఏమైనాఉన్నాయా అనే విషయంపై చరి ్చంచారు.ఆయన వెంట కృష్ణపట్నం గ్రామ సచివాలయం సర్వే బ్రహ్మాయ్య, ముత్తుకూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనను శాలువాతో సత్కరించారు.

జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు మోసం

నెల్లూరు అర్బన్,ఏప్రిల్10,ప్రభాతవార్త జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు మోసం చేస్తున్నారు అని బిజెపైఎమ్ జిల్లా అధ ్యక్షుడు గుత్తా అశోక్‌కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.జగన్ సర్కారు విధానాలను నిరసిస్తూ కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలి

నెల్లూరు అర్బన్,ఏప్రిల్10,ప్రభాతవార్త బ్లాక్ మార్కెట్ అమ్మకాలను,కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని మద్యం నిషేదించాలని జాయింట్ కలెక్టర్‌కూర్మనాధ్‌కి నెల్లూరు పార్లమెంట్ టిడిపి మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మీ మరియు మహిళా విభాగంవినతిపత్రం అందించారు.అందరూ తాగాలి,ఖజానా నింపాలి అనే నినాదంతో మద్యపానం విషయంలో వైసీపీప్రభుత్వం యొక్క వైఖరి ప్రతిపక్షంలో మద్యపానం పూర్తిగా నిషేదిస్తామన్నారు.ఈ నాలుగు సంవత్సరాలలో మరినిషేదం ఎక్కడా మద్యపాన నిషేదం అంటూ విపరీతమైనట రేట్లు షాక్ కొట్టేలా పెంచేది మీరే తగ్గించేది మీరే ఆంధ్రరాష్ట్రంలో కరోనా టైంలో మందులు దొరకలేదు.కానీ మద్యం విచ్చలవిడిగా వేర్లు అయ్యిపారింది నిజం కాదాఅని అన్నారు.మద్య నిషేదం చేస్తామన్న వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రవేటు కరంగా ఉన్నటువంటిమద్యాన్ని గవర్నమెంట్ చేసి ఏకంగా వైయస్సార్‌సీపీ ప్రభుత్వం మద ్యంపై వచ్చేటువంటి ఆదాయాన్ని 15సంవత్సరాలకి తాకట్టు పెటి అప్పు తెచ్చి పరిపాలిస్తు న్న వైసీపీ ప్రభుత్వాన్ని ఎలా నమ్మాలి జగనన్న మద్యం నిషేదంచెబుతూ శాసనసభ సాక్షిగా మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో అమ్మఒడి ఇస్తూ ఉంటే కావాలని ప్రతిపక్షాలు అడ్డుకుంటుందని ముఖ్యమంత్రి గారే చెప్పడం ఆశ ్చర్యం కాదా.కల్తీ మద్యం తాగి ఎంతోమంది మహిళలు యొక్కపుస్తులు తెగిపోతుంటే ఎలా నమ్మాలి.2024లో ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి

నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్10,ప్రభాతవార్త ప్రజాసమస్యల పరిష్కార వేదికగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న స్పందనకార్యక్రమం నెల్లూరు నగర ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యల పరిష్కారం చేసుకోవాలని నగర మేయర్‌స్రవంతి పేర్కొన్నారు.సోమవారం అన్ని విభా గాల అధికారులతో కార్యాలయంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాంసమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్పందన వేదికలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను నిర్ధిష్ట గడువులోపు సంబంధిత విభాగం అధికారులు పరిష్కారం అందించాలని ఆదేశించారు.నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్ ్పి,కుళాయి,డ్రైను,ఖాళీస్థలం,వాణిజ్య ప్రకటనల పన్నులతో పాటు ప్రతి ఇంటి నుంచి యూజర్‌చార్జీల వసూళ్లకై నిర్ధేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని సంబంధితవిభాగాల అధికా రులను కోరారు.వర్తక వాణిజ్య దుకాణాలన్నింటికీ ట్రేడ్ లైసెన్స్‌లు మంజూరు చేసి,పన్ను పరిధిలోకి తీసు కురావాలని సూచించారు.నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో జనావాసాల మధ్యపందుల సంచారాన్ని నియం త్రించాలని,ప్రత్యేక ప్రదేశాలకు వాటిని తరలించేందుకు ప్రణాళిక సద్ధం చేయాలని ఆదేశించారు.క్లీన్ ఆంధ్రప్ర దేశ్ కార్యక్రమంలో(క్లాప్)భాగంగా ప్రతి ఇంటినుంచి ప్రణాళికాబద్ధంగా చెత్తను సేకరించాల ని, యూజర్ చార్జీలవసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు.జగనన్న శాశ్వత భూహ క్కు,భూరక్ష రీసర్వే పనులను వేగవంతం చేయాలని,సర్వేలో అన్ని వివరాలను సమగ్రంగా పొందు పరచాల ని,స చివాలయాల వారీగారీసర్వే పనులను పూర్తి చేసి,రికార్డులను పదిలపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్‌చెను ్నడు,ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్,సంజయ్,ఈఈ చంద్రయ్య ఈఈ,ఇతర విభాగాల ఉన్నతా ధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

అక్కిలిగుంటను పరామర్శించిన వైసిపి నేత సిద్ధవరపు

కావలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త కావలి పట్టణ 12వ వార్డు వైసిపి నే త అక్కిలిగుంట మాల్యాద్రిని సోమ వారం వైసిపి ముఖ్యనేత సిద్ధవరపు వెంకట్రామిరెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది 12వ వార్డులోని ఆయన నివాసంలో మాల్యాద్రి విశ్రాంతి తీసుకుంటున్నారు. వెంకట్రామిరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామ ర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని రాజకీయాలలో తిరిగి చురుకైన పాత్ర పోషించాలని ఆయన కోరారు. కావలి పట్టణ రాజకీయాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. మాల్యాద్రికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు వైసిపి నేత దావులూరి శాంసన్ పాల్గొన్నారు.

రాపూరులో రెండు రోజుల పాటు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పర్యటన

రాపూరు,ఏప్రిల్10ప్రభాతవార్త వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చా ర్జ్,తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్టకమ్యూనిటీ డెవలప్‌మెంట్ బో ర్డు ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, స్థానిక సంస్థల యంఎల్సీ మేరిగ మురళీధర్‌తో కలసి మంగళవారం నుండి రెండు రోజుల పాటు రాపూరు మండలంలో పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం రాపూరు మండల పరిషత్ కార్యలయంలో ఉదయం 11 గంటలకు జరిగే మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గోంటారు. అనం తరం మద్యాహ్నం 3 గంటలకు రాపూరు పంచాయితీపరిధిలోని 3వ సచివాలయం వున్న సైదాదుపల్లి గ్రామసచివాలయం పరిధిలో గడప,గడపకు మన ప్రభుత్వంకార్యక్రమంలో పాల్గోంటారు. 12వ తేది బుదవారం ఉదయం 10 గంటలకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోనిశ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలపై నిర్వహించే ఆధికారుల సమీక్షాసమావేశంలో పాల్గోంటారు. మద్యాహ్నం 3 గంటలకు రెండవ రోజు గడప,గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్నిసైదాదుపల్లిలో వున్న సచివాలయం 3 పరిధిలో నిర్వహిస్తారు. సాయంత్రం 7 గంటలకు రంజాన్ మాసం సందర్భంగారాపూరులోని షాధీమంజిల్‌లో పాపకన్ను సోదరులైన పాపకన్ను మధుసూధన్ రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డిలుఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందులో పాల్గోంటారు.ఈ కార్యక్రమాలలో ఆయన వెంట వైసిపి సీనియర్ నాయకులుమాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డిలు పాల్గోంటారని మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని యంపీటీసి లు,సర్పం చ్‌లు,స్థానికసంస్థలు ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు పాల్గోని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా టిడిపి నిరసన

రాపూరు,ఏప్రిల్10ప్రభాతవార్త పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా సోమవారం రాపూరు మండలంలో వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మండల టిడిపి ఆధ్యక్షుడు దందోలు వెంక టేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాపూరు బస్టాండ్ సెంటర్ నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు పార్టీనాయకులు,కార్యకర్తలతో కలసి పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉప సంహరించుకోవాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీనిర్వహించారు. అధికారంలోకి వచ్చిన తరువాత 7 సార్లు రూ.57 వేల కోట్ల రూపాయిల భారాన్ని ప్రజలపై మోపిన వైసిపి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలనిసబ్ స్టేషన్‌లో వున్న కార్యలయం సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు.రాష్ట ఎస్సీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి పచ్చిగళ్ల రత్నం, మండల మహిళా ఆధ్యక్షురాలు రమణమ్మ, మండల ప్రధాన కార్యదర్శి తూమాటిపెంచలయ్య,నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి బోమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాపూరు పట్టణ ప్రధానకార్యదర్శి సంకల పాప య్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింతకుంట రాజా, మండల బూత్ కన్వినర్ మహేష్, ఐటిడిపిగ్రామ కోఆర్డి నేటర్‌లు, వడ్లపల్లి సింహాద్రి,బక్కా శంకర్,సిరిపురం రాజా, వెలుగోను పార్టీ ఆధ్యక్షుడు,ఎస్సీ సెల్ కార్యదర్శి పచ్చిగళ్ల వెంకటేశ్వర్లు, బూత్ కన్వినర్ చంద్ర,శేషం రమణయ్య, తదితరులున్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై టిడిపి నేతల ఆందోళన

వింజమూరు,ఏప్రిల్10ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతృత్వంలోని జగన్‌ప్రభుత్వం లూఠీకోసమే విద్యుత్ వినియోగదారులపై అక్రమ మార్గంలో చార్జీలు మోపుతున్నారని టిడిపి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. సోమవారం వింజమూరు మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి ఆధ ్వర్యంలో టిడిపి నేతలు ర్యాలీగా సబ్‌స్టేషన్‌వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా గొంగటి రఘునాధరెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధినాయకత్వం పిలుపు మేరకు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ , మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు వైసిపి ప్రభుత్వ తీరుపై పార్టీ శ్రేణులు నిరసన గళమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు , అప్పులబాదుడు దాదాపు 57వేల కోట్లకు చేరిందన్నారు. తారీఫ్‌లు కుదింపు ,శ్లాబ్‌మార్పులు ,ఫిక్స్‌డ్ చార్జీలు అదనపు డిపాజిట్ల రూపంలో 7సార్లు విద్యుత్‌చార్జీల భారం ప్రజలపై మోపారన్నారు. ఈ ప్ర భుత్వం ఏర ్పడినప్పటి నుండి దాదాపు 31వేల కోట్లు డిస్కంకు బకాయిలు చెల్లించాలని, రైతులకు మోటార్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతుల మెడకు ఉరితాడులుగా మోపారని , స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం ద్వారా 6వేల కోట్ల రూపాయల కుంభకోణానికి ఈ ప్రభుత్వం తెరతీసిందన్నారు. 61వేల రూపాయలు విలువచేసే ట్రాన్స్‌ఫార్మర్ ను లక్షరూపాయలకు పెంచి కొనేందుకు రెడీ అయ్యారన్నారు. మిగులు విద్యుత్ ఉండగా ఈ పాలకులు భారీగా ఒప్పందాలు చేసుకొని బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వ పాలనలోనే ప్రజలకు న్యాయం జరుగుతుండేదన్నారు .ఈ ప్రభుత్వ తీరును ప్రతిఒక్కరూ తమ గళంతో గట్టిగా నిన దించాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఖాజావలి, మాజీ మండల కన్వీనర్లు యన్నం రామచంద్రారెడ్డి, గూడా నర సారెడ్డి, పట్టణ తెలుగుయువత నాయకుడు కోడూరు నాగిరెడ్డి, గిరిజన సంఘ మహిళా నేత నూతలపాటి జయలక్ష్మి, వాణిజ్యభాగ ప్రతినిధులు చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, ఏరియా క్లస్టర్ ఇన్‌చార్జ్ కొండ పల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, ఎఎంసి మాజీ డైరెక్టర్ వాసు, నాయకులు మహబూబ్‌బాషా, పెద్దేటి చెన్నయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, పాశం ఎరుకల నాయుడు, పల్లాపు అంకయ్య, తిరుపతాచారి, అంచూరి శ్రీనివాసులు, పాములపాటి మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు.

సేవ్ కనిగిరి రిజర్వాయర్

నెల్లూరు అర్బన్,ఏప్రిల్10,ప్రభాతవార్త కనిగిరి రిజర్వాయర్‌లో సర్వేనెంబర్ 920లో 100ఎకరాల్లో జరుగు తున్న అక్రమ గ్రావెల్ త్వకాలు గురించి ప్రమాదపు అంచుల్లో ఉన్న రిజర్వాయర్ కాపాడటం కోసం తెలుగు దేశం కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ పొలంరెడ్డి దినేష్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో కార్యకర్తలతో వచ్చి నిరసన వ్యక్తం చేశారు.ఇన్‌చార్జి కలెక్టర్ కూర్మనాధ్‌ని కలిసి వినతిపత్రం అందించారు.నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం పరిధిలో రైతుల వర ప్రదాయిని అయిన కనిగిరి రిజర్వాయర్‌ను స్వాతంత్ర్యానికి ముందే సర్ ఆర్థర్‌కాటన్ గారి చొరవతో ఆయన స్వీయ పర్యవేక్షణలో గ్రామ రెవెన్యూ పరిధిలో దాదాపు 4టిఎంసీల సామర్థ్యం కలిగిన కనిగిరి రిజర్వాయర్ నిర్మాణం చేశారు.ఈ రిజర్వాయర్ కారణంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం,విడవలూ రు,కొడవలూరు,కోవూరు,ప్రాంతాల్లో పూర్తి డెల్టా ప్రాంతం అయిందని రైతులు మూడు పంటలు పండించుకోవడానికి కారణం కూడా ఈరిజర్వాయర్ మాత్రమే దాదాపు లక్షా యాభైవుల ఎకరాలు ఈ రిజర్వాయర్ మీద ఆధారపడి ఉన్నాయని వేలమందిరైతులు ఆధార పడిఉన్నారన్నారు.ఈ రిజర్వాయర్‌కి సహజ సిద్ధమైన ఎర్రమట్టి,గ్రావెల్‌తో ఉన్న ఆనకట్టలు రక్షణకవచంలా ఉన్నాయి.సర్వేనెంబర్ 920లో 2వేల ఎకరాలు భూమి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఉంది. ఈరిజ ర్వాయర్‌ను కాపాడుకోవడానికి దాదాపు 85సంవత్సరాల కాలంలో ప్రతి ప్రభుత్వం ఈ రిజర్వాయర్‌ను కాపా డుకుంటూ ఉంది అయితే నేటి అక్రమార్కులు చేతిలో బలైపోతుంది.కాపాడండి శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అండదండలతో ఇరిగేషన్ అధికారులుతోడుగా పోలీస్ అధికారులు రక్షణలో గ్రావెల్ మాఫియాగా ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన తహసిల్దారును అహ్వానించిన సర్వేయర్లు

బుచ్చి ఏప్రిల్ 10 ప్రభాతవార్తబుచ్చిరెడ్డిపాళెం నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వీరి సుధీర్ కుమార్‌ని సర్వేయర్ రమేష్, మండలంలోని సచివాలయ సర్వేయర్లు ఆయనకు స్వాగతం పలికారు.ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు.

మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన సుధీర్‌బాబు

కావలి రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త పీటర్ పాల్స్ మినిస్ట్రీ అధినేత దేవరకొండ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో కావలి పట్టణం వెంగళరావునగర్ బోర్డు వద్ద సోమవారం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని సుధీర్‌బాబు ప్రారంభించారు. మజ్జిగను తొలుత పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి ప్రయాణం చేసే వారికి వేసవి తాపాన్ని తీర్చేందుకు పలు చోట్ల మజ్జిగ చలివేంద్రాలు, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవికాలం పూర్తయ్యేంతరకు నిర్విరామంగా స్వచ్ఛందంగా వీటిని కొనసాగిస్తామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా వున్నందున ఈ చలివేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీటర్ పాల్ కోఆర్డినేటర్ పాడేటి థామస్, అసోసియేట్ అధ్యక్షులు ఏసుబాబు, ఈదురు జయపాల్, పీటర్‌పాల్ వైవజనులు జోసెఫ్, రవి, క్రైస్తవ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల స్పందన చూస్తుంటే వైసిపి విజయం తథ్యం

కావలి రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రజల స్పందన చూస్తుంటే రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరలా ఘన విజయం సాధిస్తుందని కావలి 3వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు తెలిపారు. కావలి 3వ వార్డులో స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్, నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించడమే కాకుండా సమస్యలు గురించి తెలుసుకున్నారు. ఇళ్ళ ముందు వారి అనుమతితో స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా మండలి కృష్ణారావు మాట్లాడారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే రాబోవు ఎన్నికలలో మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి శాసనస భ్యులుగా హ్యాట్రిక్ కొట్టి మంత్రి కూడా అవుతారనిపిస్తుందన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా జగనన్న స్టిక్కర్లను అంటించుకొని జగనన్నకు మద్దతు ప్రకటించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ధనలక్ష్మి, వైసిపి నాయకులు నాయబ్‌రసూల్, శ్రీనివాసులు, శంకరయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తయారుకావాలి



కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : గ్రామాలు పూర్తి స్థాయిలో స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటిని పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చూపకుండా వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వీటితో పాటు పన్నుల వసూళ్లపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ఈ పన్నుల్లో వచ్చే గ్రంథాలయ సెస్‌ను కూడా లెక్కగట్టి వారి ఖాతాలో జమ అయ్యేలా చూడాలన్నారు. గ్రామాల్లో వీధి కుక్కలను నివారించేందుకు బ్లూ క్రాస్ సహకారంతో వాటికి ఇంజక్షన్‌లు వేసేలా ఈ నెలలో చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు పంచాయతీ కార్యదర్శులు సహకరించి బ్లూ క్రాస్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ కల్పన పంచాయతీ కార్యదర్శులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

కలుజుపై బ్రిడ్జి నిర్మాణ సాధనకు ప్రభుత్వం చొరవ చూపాలి

కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : కోవూరు పంచాయతీ పరిధిలోని కలుజు వద్ద బ్రిడ్జి లేక వర్షాకాలం సమయంలో పాటూరు, గుమ్మలదిబ్బ, బుచ్చి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఎం నాయకులు శేషయ్య పిలుపునిచ్చారు. కోవూరులోని బజారు సెంటర్‌లో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పినా అది కార్యరూపం దాల్చలేదు. ఈ కారణంగా వర్షాకాలం వస్తే పై ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవడమే కాకుండా ఇటీవల కురిసిన వర్షాలకు ఒక యువకుడు మృత్యువాత కూడా పడ్డాడు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు గుర్తించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే బాబు, సుబ్బారావు, సురేంద్ర, సురేష్, విజయ్‌కుమార్, మల్లికార్జున్‌రెడ్డి, ఖాలేషా, హరి, బుజ్జయ్య, పెద్దబ్బయ్య, ఉన్నారు.

నేడు తాత్కాలిక ఆధ్యక్షురాలి ఆధ్యక్షతన రాపూరు మండల సమావేశం

రాపూరు,ఏప్రిల్10ప్రభాతవార్త రాపూరు మండల సర్వసభ్య సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు జరగనున్నది. రాపూరు యంపీపీగా వున్న చెన్ను బాలకృష్ణా రెడ్డి గత నెల 27వ తేది ఆకస్మికంగా మృతి చెందడంతో మండల ఉపాధ్యక్షురాలిగా వున్న రాపూరు బిట్ 3 యంపీటీసి కె. ప్రసన్న తాత్కాలిక ఆధ్యక్షురాలిగా ఈ సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ యంపీడీఓ వీర్రాజు తెలిపారు.

సదరంకు స్లాట్లు బుక్ చేసుకోవాలి

కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : కోవూరులోని ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రతి సోమవారం నిర్వహించే సదరం సంబంధించి మీ సేవలో స్లాట్లు బుక్ చేసుకోవాలని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. కోవూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించి ఆన్‌లైన్‌లో సదరం కోసం స్లాట్లు బుక్ చేసుకోవలని చర్యలు చేపట్టిందని, అవసరమైన వారు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ కిషోర్ ఉన్నారు.

ఏప్రిల్ నెలాఖరులోగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలి

కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఇంకా ఈకేవైసీ నమోదు చేసుకోని రైతులు ఈ నెల 30వ తేది లోగా నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూరానున్న ఎడగారుకు సంబంధించి విత్తనాలు కావాల్సిన రైతులు సంబంధిత ఆర్‌బీకేలలో నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ఎల్ ఆర్ 34449, ఎన్ఎల్ఆర్ 3354,ఎన్ఎల్ఆర్400024, ఎన్ఎల్ ఆర్400054 రకాలను ఈ ఎడగారుకు గుర్తించడం జరిగిందన్నారు. ఈ విత్తనాలు కావాల్సిన రైతులు వెంటనే వారి వారి పరిధిలో ఉన్న ఆర్‌బీకేలకు వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డ్రోన్‌లను 40 శాతం సబినసడీతో అందజేయడం జరుగుతుందని, అర్హత కలిగిన రైతులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద కస్టమర్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులు ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జగనన్నపై ప్రజల్లో పూర్తిస్థాయిలో నమ్మకం

కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల్లో పూర్తిస్థాయిలో నమ్మకం ఉందని, రానున్నది కూడా వైసీపీ ప్రభుత్వమేనని జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత పేర్కొన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్తుకు సంబంధించి ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అంటించడమే కాకుండా ప్రభుత్వం అందించిన బుక్‌లెట్‌లో ప్రశ్నలను వారికి వివరించి సమాధానాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు ఆశించిన మేర పథకాలు ప్రజలకు అందించిన దాఖలాలు లేవని జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పన్నెం సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు సుప్రజ, నేతలు కె. సుబ్బయ్య, కె. మురళి, ఎస్‌కే మసూద్, కమలాకర్, తదితరులు ఉన్నారు.

గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి

కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అందించిన మంచి అవకాశాన్ని లబ్ధిదారులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకని నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా సహకరించాలని ఎపీడీవో శ్రీ హరి పేర్కొన్నారు. కోవూరులోని నందలగుంటలో ఉన్న జగనన్న కాలనీ లేఅవుట్‌లో నిర్మాణాలను సోమవారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులు పూర్తిస్థాయిలో సహకరించి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేందుకు చొరవ చూపాలన్నారు. ఇంటికి అవసరమయ్యే వివిధ రకాల మెటీరియల్స్‌ను గృహ నిర్మాణ శాఖ అందజేస్తుందని, ఈ అవకాశాన్ని వారు పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి , తదితరులు ఉన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు.. ఘనంగా ఏకాంత సేవ

కోవూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ ఉతసవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ప్రతి రోజూ ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ అర్చకులు సత్యనారాయణచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఏకాంతసేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పలుకూరు సుబ్బారావు, అమృతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు రాఘవేంద్ర, జయప్రకాష్, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతోనే సిమెంట్‌రోడ్డు

బుచ్చి ఏప్రిల్ 10 ప్రభాతవార్త కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో రాజ్య సభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 10 లక్షల రూపాయాలతో నిధులతో బైపాస్‌రోడ్డు నుండి శేషాద్రి నగర్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజమురళీ తెలిపారు. ఆమె సిమెంట్ రోడ్డును పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమా ర్‌రెడ్డికి, రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట వైసిపి నాయకులు కార్యకర్తలున్నారు.

అనారోగ్యంలో లారీ డ్రైవర్‌మృతి

కావలిరూరల్,ఏప్రిల్10,ప్రభాతవార్త:అనారోగ్యంతో చిత్తూరు జిల్లా గ్రీమ్స్‌పేట మసీదుమిట్టకు చెందిన బత్తల బాలాజి(41) లారీ డ్రైవర్ అనారోగ్యంతో మృతి చెందాడు.కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు మృతుడు బత్తల బాలాజి ఎక్కడనుండో మినీలారి లోడు తీసుకొని కావలి మండలం గౌరవరంవద్దగల హెచ్.పి పెట్రోలు బంకు ప్రక్కన కాఫీడే ప్రక్కన పార్కింగ్ స్థలంలో లారీని ఆపివుండగ సదరు రారీడ్రైవర్ అనారోగ్యంవల్ల కాని లేక పిట్స్ వచ్చినందువల్లగాని లారీ కాబిన్‌లో బోర్ల పడిపోయి చనిపోయినట్లు గౌరవరం వి.ఆర్.ఎ మేపల్లి మురళి కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు.ఎస్.ఐ వెంకట్రావు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలియజేశాడు.

స్మశాన స్థలాన్ని కాపాడండి

సీతారామపురం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

సీతారామపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని 23 4/6 సర్వేనెం బర్‌లో ఉన్న భూమినిగత కొన్ని సంవత్సరాలుగా తంగసానిపల్లి గ్రామానికి చెందిన ఎస్సి,ఎస్టి కులాల వారుస్మశాన స్థలంగా వాడుకుంటు అంత్యక్రియలను నిర్వహిస్తున్నట్లు తహసిల్దారు ఎం.శ్యాం సుందర్ రాజ కుతంగసానిపల్లి గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతు కొందరు ఆ స్మశాన స్థలానిఆక్రమించుకుంటున్నారని సత్వరమే చర్యలు తీసుకొని శ్మశాన స్థలంగా రికార్డులలో పొందు పరచి గ్రామస్తులు కోరారు.స్మశాన స్థలాన్ని అభివృద్ధి చేసి చుట్టు ప్రహరిగోడ నిర్మాణం చేయాలని కోరారు.

విద్యుత్‌చార్జీల పెంపునకు టిడిపి నిరసన

సీతారామపురం ఏప్రిల్ 10 ప్రభాతవార్త సీతారామపురం మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రాజు మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు సంవత్సరాలలోఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచిందని వారు విమర్శించారు. పేదలపై సుమారు 56 వేల కోట్లరూపాయాల భారాన్ని మోపి పేదల నడ్డి విరిస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వం విమర్శించారు.చంద్రబాబునాయుడు హయాంలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని ఎస్సి,ఎస్టిలకు2 వందల యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందజేశారని గుర్తు చేస్తు అలాటింది ప్రస్తుత ప్రభుత్వంఉచిత విద్యుత్ ఎత్తివేసి పేదలపై భారం మోపిందని విమర్శించారు.వైసిపి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జిలు తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జిలు పెంచి మాటతప్పిన ప్రభుత్వం అని వారు ఎద్దెవ చేశారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జడ్‌పిటిసి కలెవల జ్యోతి,ఎస్సి సెల్‌నాయకులునేలటూరు జాషువా, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి సింగాల నాగేశ్వరరావు,తురకా వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్,ప్రవీణ్,సుమన్,రాజేష్,కిరణ్,ఖాజామొహుద్దీన్,పెద్ద గౌస్,జయరాములు,బాబు,తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

కావలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త వైసిపి జగన్‌రెడ్డి పాలనలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 17 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపారని టిడిపి నేతలు దుయ్యబట్టారు. పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు కావలి పట్టణ ఉదయగిరి రోడ్డులోని ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో సోమవారం పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలపై ట్రూ అప్ చార్జీల బాదుడు అత్యంత దారుణమన్నారు. ఈ సైకో పోవాలి, సైకిల్ రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటులో భారీ కుంభకోణం జరుగుతోందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించడం సిగ్గుచేటన్నారు. రైతులు పండించే పంట పొలాలకు మోటార్లు పెట్టి రైతు మెడకు ఉరి బిగిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వ పాలన అంతం దిశగా పయనిస్తోందన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే అందుకు నిదర్శనమన్నారు.

చంద్రబాబు ప్రభుత్వ పాలనలో మిగులు విద్యుత్... తెలుగుదేశం పార్టీ చంద్రబాబు ముఖ్యమంత్రి పాలనలో మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్మడం ద్వారా విద్యుత్ చార్జీలు పెంచలేదని టిడిపి నేతలు గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచకపోగా ఇళ్లు, పరిశ్రమలకు నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేసిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. మోసపూరిత జగన్మోహన్‌రెడ్డి మాటలను నమ్మే పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. జగన్‌రెడ్డి అన్ని రకాల బాదుడులకు తట్టుకోలేక ప్రజలు రానున్న ఎన్నికలలో ఆయనను ఇంటికి పంపేందుకు సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఎస్.కె.మస్తాన్, కాకి ప్రసాద్, ద్రోణాదుల వెంకట్రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, వికలాంగుల జాతీయ నేత మండవ వెంకట్రావు, గొట్టిపాటి రాము, పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, కావలి పట్టణ, రూరల్ టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.విద్యుత్ అధికారుల పనితీరును దుయ్యబట్టారు.

స్కూల్ స్వీపర్లకు ఐదు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి

కావలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త కావలి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు ఇవ్వాల్సిన ఐదు నెలల జీతాల్ని వెంటనే విడుదల చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్వీపర్లు ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కె.మోహన్, నాయకులు మధుసూదన్‌రావు, స్వీపర్ల సంఘం మహిళా నేతలు పద్మ, కామాక్షి, శోభలు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పనుల క్రింద శానిటేషన్ వర్కర్లుగా పనిచేస్తున్నారన్నారు. వీరికి ఐదు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని ఈ పేద స్వీపర్లకు ప్రతి నెల జీతాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

అల్లూరు సబ్‌స్టేషన్ వద్ద టిడిపి నేతలు ధర్నా

అల్లూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ సోమవారం అల్లూరు సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బండి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని దుయ్యబట్టారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుర్లా కృష్ణారెడ్డి, కత్తుల శ్రీకాంత్, రామిశెట్టి కృష్ణ చైతన్య, పొనకా హర్షిత్‌రెడ్డి, నజీర్, చెంతాటి రాజశేఖర్‌బాబు, వేగూరు శ్రీనివాసులు, గోళ్ళ వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట టిడిపి నేతల నిరసన

బిట్రగుంట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలు మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మీపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల పార్టీ నేతలు విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 57 వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపిందన్నారు. తాము అధికారంలో వున్నప్పుడు ప్రతిపక్ష నేతగా వున్న జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వినియోగదారులపై అదనపు భారాన్ని మోపుతున్నారని దుయ్యబట్టారు. వ్యవసాయ రంగానికి సంబంధించి విద్యుత్ మీటర్ల ఏర్పాటును పది రాష్ట్రాలు వ్యతిరేకించినా మన రాష్ట్రంలో విద్యుత్ మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాడు వేస్తున్నారన్నారు. వచ్చే నెల నుంచి యూనిట్‌కు మరో 40 పైసలు చార్జీల పెంపు వుంటుందన్నారు. వెంటనే పెంచిన చార్జీలు తగ్గించాలని వినియోగదారులపై అదనపు భారం మోపవద్దని, వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు బిగించవద్దని డిమాండ్ చేశారు. అనంతరం ట్రాన్స్‌కో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, నాగులవరం మాజీ సొసైటీ అధ్యక్షులు ఎర్రం వెంకటేశ్వర్లరెడ్డి, టిడిపి నేతలు కోదూరు వెంకటేశ్వర్లరెడ్డి, రావి విజయ్‌కుమార్, సాతనాల సుబ్బానాయుడు, బదుగు వెంకయ్య, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

ఆత్మకూరు,ఏప్రిల్10ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఇరిగేషన్ సచివాలయం పరిధిలోని 21 వ వార్డు ఎస్టీ మోడల్‌కాలనీ, ఉలవడిబ్బ ప్రాంతాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మున్సిపల్ కార్యాలయంలో అధికారులు , ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వ హించారు. సచివాలయం పరిధిలో గుర్తించిన సమస్యలను ఏమేరకు పరిష్కరించారో ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోడల్ ఎస్టీ కాలనీలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు ఆయన దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. వార్డు పరిధిలో పలువురు లబ్ధిదారులు సొంతంగా ఇంటి నిర్మాణాలు చేసుకుంటామని , ప్రభుత్వ అనుమతి మం జూరు చేయించాలని కోరడంతో వెంటనే గృహనిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో 93 సచివాలయాల్లో ఇప్పటివరకు 42సచివాల యాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంతోపాటు వైఎస్ఆర్‌సిపి తరపున జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నా మన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలనలో 1.74కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, ముఖ్యమంత్రి ప్రజలకు అంద జేస్తున్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేలా గృహసారథులు , సచివాలయ కన్వీ నర్లు, నాయకులు, ప్రజా ప్రజానిధులు కృషి చేస్తున్నారన్నారు. 10రోజుల్లో ప్రతి ఇంటికి జగనన్నే మా భవి ష్యత్తు కార్యక్రమం పూర్తవుతుందని ఇప్పటివరకు 42సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆగస్టులోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా చూస్తున్నా మన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో పర్యటన సందర్భంగా గుర్తించిన చిన్న చిన్న సమస్యలే ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ పరిధిలో ఉద్యోగాల కోసం ఎక్కువగా అర్జీలు అందాయని గతంలోనే జాబ్ మేళ నిర్వహించడం జరిగిందని మరో రెండునెలల్లో మరో జాబ్‌మేళా ఏర్పాటు చేసి నియోజకవర్గం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషయ్య, డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఎన్.ప్రతాప్‌రెడ్డి, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులపై విద్యుత్ భారం దారుణం

నెల్లూరు ఏప్రిల్ 10, ప్రభాతవార్త– వైద్యం నాలుగేళ్ళలో ఏడోసారి విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యులపై విద్యుత్ భారాన్ని మోపడం దారుణమని తెలుగు దేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి మండిప డ్డారు. సోమవారం నగరంలోని గాంధీ బొమ్మ కూడలిలో విద్యుత్ చార్జీలకు నిరసనగా కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కిరోసిన్ బుడ్డీలను వెలి గించి నిరసన తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి ప్రతి దాని మీదా పన్నులు వేస్తూ ప్రజలను పట్టి పీడించుకుతింటున్నాడని ఆయన విమర్శించారు. విద్యుత్ చార్జీల పేరుతో జగన్ రూ.57వేల కోట్లు ప్రజలపై భారాన్ని మోపాడని ఆయన ఆరోపించాడు. ప్రజలను దోచుకోవడమే పనిగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెంచిన చార్జీలను తగ్గించాలని వసూలు చేస్తున్న డిపాజిట్లను రద్దు చేయాలని కోటంరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలపై పెనుభారం మోపుతున్నా మాజీమంత్రి చింపాంజీ మోహం వేసుకుని టీడీపీ నేతలు విమర్శించడం అసహ్యంగా ఉందన్నారు. జగన్ నరరూప రాక్షసుడి పరిపాలన సాగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆయన నికృష్ట పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల.మధు, కప్పిర.శ్రీనివాసులు, పిట్టి.సత్యనాగేశ్వరరావు, ఉచ్చి. భువన శ్వర్‌ప్రసాద్, ముప్పాళ్ల.విజేతరెడ్డి, ప్రశాంత్, తానే మస్తాన్, ఆకుల.హనుమంతు మహేంద ర్‌రెడ్డి(చిన్నబ్బయ్య), పుట్టా.అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలపై విద్యుత్ చార్జీలతో మోత

వరికుంటపాడు,ఏప్రిల్10,ప్రభాతవార్తఃజగన్‌రెడ్డి ప్రభుత్వం పేదలపై విద్యు త్‌చార్జీల రూపంలో మోయలేని భారం మోపుతు తీవ్ర ఇబ్బందులకు గురిచే స్తుందని వ్యవసాయ మోటార్లకుసైతం మీటర్ల ఏర్పాటుచేసేందుకు సన్నా హాలుచేస్తూ రైతన్నలపైకూడా చార్జీల మోత మ్రోగించడం ఏమిటంటు తెలు గుదేశంపార్టీ మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.సోమవారం స్థానిక విద్యుత్ ఉపకేంద్రం వద్ద తేదేప నాయకులు నిరసనకార్యక్రమాన్ని చేపట్టారు ప్రభుత్వానికి వ్యతిరేకంగ నినాదాలు చేశారు.గ్రామీణ స్థాయిలో అనేక విద్యుత్ సమస్యలు నెలకొని వున్నాయని రైతులకు అందించే ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటులో సిబ్బంది విసూళ్ళకు పాల్పడుతున్నారంటు విమర్శించారు.ఏ.ఇ కుద్దూస్‌భాషకు వినతిపత్రాన్ని అందజ శారు.ఈకార్యక్రమంలో మాజీ కన్వీనర్ చంద్రా వెంకయ్య,టి.డి.పి మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్,తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ,నాయకులు వెంగల్‌రావు,పోకా మహేష్,మాధవరావు,నందిపాటి ఆరోన్,ఆరికొండ వెంకటరత్నం,మట్టే హరినారాయణ,సుంకర రాధాకృష్ణ,తాతపూడి లాబాన్,గుర్రం గోపి,కామేపల్లి శ్రీనివాసులుపూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ తరలింపును అడ్డుకున్న ట్రాక్టర్ డ్రైవర్లు

జలదంకి,ఏప్రిల్10,ప్రభాతవార్తఃజలదంకి పెద్దచెరువునుంచి సోమవారం గ్రావెల్ తరలిస్తుండగ జలదంకికి చెందిన కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు అడ్డుకున్నారు.ఈవిషయంపైన వారు మండల తహసిల్దార్,ఇరిగేషన్‌శాఖ అధికారులకు ఫిర్యాదుచేశారు.ఫిర్యాదు అందుకున్న రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ఇరిగేషన్‌అధికారులతో గ్రావెల్ తరలింపుపై అనుమతులు ఉన్నాయాలేదా అనే విషయాన్ని వారు క్షుణ్ణంగ పరిశీలించారు.జలదంకి గ్రామానికి చెందిన ఎం.పి.టి.సి మాధవరావు,ట్రాక్టర్ డ్రైవర్లు చేసిన ఫిర్యాదులో వాస్తవాలు లేవని అనుమతులు వున్నాయని వారికి తెలపడం జరిగింది.మాగ్రామస్తులకు అవసరమైన సందర్భంలోచెరువులోని గ్రావెల్‌ను తరలించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని వారు కోరారు.నిబందనలు ప్రకారం ధరఖాస్తు చేసుకుంటే అనుమతులిస్తామని అదికారులుతేల్చిచెప్పారు.దీంతో సమస్య సామరస్యంగ పరిష్కారమైంది అనంతరం ఇరిగేషన్,వెవెన్యూ,పోలీసు అదికారులువిలేఖర్లతో మాట్లాడుతు గ్రావెల్ ఎక్కడ నుంచైనా తరలించాలంటే ప్రభుత్వ నిబందనల ప్రకారం ప్రభుత్వానికి సెస్ చెల్లించి అనుమతి పత్రాలు పొం దాలనిలేని పక్షంలో చర్యలుతీసుకొని జరిమానా విధించి కేసులునమోదు చేయాల్సివస్తుందని హెచ్చరించారు.

12న నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం

నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్10,ప్రభాతవార్త నెల్లూరు నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ ప్రత్యేక సమావేశం ఏప్రిల్ 12వ తేదీన నిర్వహించనున్నట్లు నగరమేయర్‌స్రవంతి జయవర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు .నె ల్లూరు నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ సమావేశంలో 20 22-2023సవరించిన బడ్జెట్,2023-2024బడ్జెట్‌ను మే యర్ ప్రవేశపెట్టమన్నారు.బుధవారంఉదయం 10:30 గం టలకు నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఏపిజే అబ్దుల్ కలాం కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రారంభమైయ్యే బడ్జెట్ సమావేశానికి డిప్యూటీ మేయర్లు,అన్ని డివిజన్ల కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు,ఎక్స్‌ఆఫీషియో సభ్యులు,అందరూ తప్పకుండా హాజరు కావాలని మేయర్ కోరారు.సమావేశ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు నగరపాలక సంస్థ అధికారులు పర్యవేక్షించాలని మేయర్ ఆదేశించారు.

నెల్లూరు జేసి కూర్మనాథ్‌కు అర్జీ సమర్పించిన బిజెపి నాయకురాలు నళినీదేవి

నెల్లూరు అర్బన్,ఏప్రిల్10,ప్రభాతవార్త కందుకూరు శాసనసభ నియోజకవర్గ పరిధిలోని ఉలవపాడు మం డలం చాగొల్లు-చాకిచర్ల మధ్య రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణ పనుల విషయంలో పరిసరగ్రామ ప్రజల మనో భోలను పరిగణలోకి తీసుకుని పనులు చేపట్టే విధంగా అదేశించాలని కోరుతూ కందుకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఉన్నం నళినీదేవి సోమవారం ఉదయం నెల్లూరుజిల్లా జేసి కూర్మనాథ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గతంలో కూడా చెన్నై విజయవాడు మార్గంలో పలుసాంకేతిక కారణాలు,ప్రజల వ్యతిరేకత కారణంగా 6బ్రిడ్జి నిర్మాణాలు నిలుపుదలచేసి టెండర్లను రద్దు చేయడంజరిగిందన్నారు.సుబ్బరాయుడు సత్రం గ్రామానికి ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల తీవ్రనష్టం వాటిల్లేప్రమాదంఉందని నళినీదేవి ఆయనకు సమస్యను వివ రించారు.అనంతరం జేసీ కూర్మనాథ్ మాట్లాడతూ బ్రిడ్జి నిర్మాణం విషయంలోస్థానిక ప్రజలు వ్యక్తం చేస్తు న్న పలు అంశాలను పరిగణలోకి తీసుకుంటామని,వారి మనోభావాలకు అనుగుణంగాబ్రిడ్జి నిర్మాణం కోసం వారు చేసిన విన్నపాలను రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు,రైల్వేశాఖ ఉన్నతాధికారులకుతెలియజేస్తామని నళినీదేవికి ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నళినీదేవితోపాటు బిజెపి సీనియర్‌నాయకులు కృష్ణారెడ్డి,సత్యనారాయణ,జనసేన నాయకులు,సుబ్బరాయుడుసత్రం గ్రామపెద్దలు,మహిళలు ఉన్నారు.

కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మనం నువ్వే జగన్

నెల్లూరు సిటీ,ఏప్రిల్10,ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంట్ సభ్యులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు 23వ డివిజన్ పరిధిలోని పడారుపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దుద్దగుంట శ్రీనివాసులు రెడ్డి(ఒరిస్సా) నిర్వహించారు.గడపగడపకు వెళ్లి ప్రభుత్వం సంక్షేమ ప్రజాభివృద్ధి కార్యక్రమాల అమలుపై వివరించారు.సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతున్నాయా లేదా ఎవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా 4ఏళ్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కులమతాలకు,రాజకీయాలకు అతీతంగా ఓటువేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దకు ్కతుందన్నారు.సుపరిపాలన అంది స్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు.ప్రజలే స్వయంగా 92960 82960అనే నెంబర్ కు మిస్డ్‌కాల్ ఇచ్చి ప్రతి ఇంటికి స్టిక్కర్ అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి పాతపాటి పుల్లారెడ్డి,మండల జెసిఎస్ మొయిళ్ళ సురేష రెడ్డి,వైసీపీ నాయకులు మల్లికార్జున రెడ్డి,మస్తాన్‌రెడ్డి,శివయ్య, కేశవులు,వాలంటీర్లు, కన్వీనర్లు,గృహసాధులు పాల్గొన్నారు.

మాతృ, శిశు మరణాలు నిరోధించడమే ప్రధానమంత్రి సురక్షిత పథకం

కావలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త మాతృ, శిశు మరణాలు తగ్గించాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని వక్తలు తెలిపారు. కావలి రాజీవ్‌నగర్ పిహెచ్‌సి సెంటర్‌లో డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సోమవారం గర్భవతులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ద్వారకనాథ్ చౌదరి, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి,సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మూఢ నమ్మకాల బారినపడకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనత లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు.లింగ వివక్షత వుండరాదన్నారు. అనంతరం ఐరన్ పొలిక్ సిరప్‌లు, కాల్షియం, విటమిన్ మాత్రలు పంపిణీ చేశారు.

కార్పొరేషన్ పార్క్ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్10,ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని 23వ డివిజన్ కు సంబంధించిన కార్పొరేషన్ పార్క్‌స్థలం ఆక్రమణ నుండి తొలగించాలి స్పందనకార్యక్రమంలో టిడిపి పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో 23వ డివిజన్,జవిఆర్ కాలేజ్ పక్కన సప్తగిరి లేఔట్ ఎల్పీ నెంబర్95/91 ఈ లేఔట్ ప్రకారం నెల్లూరు నగరపాలక సంస్థ పార్క్ నిర్మాణం కొరకు 4ఎకరాల 143సెంట్లు స్థలం కేటాయించడం జరిగింద న్నారు.కొంతమంది ప్రభుత్వ కార్యాలయం సెవలు రోజులు చూసి శని,ఆదివారాల్లో ఆ స్థలంలో సుమారు 98సెంట్లు స్థలమును ఆక్రమించి,కంచవేసి,రూము ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.గతంలో కూడా కొంతమంది ఈ స్థలాన్ని ఆక్రమించి అప్పటి నగరపాలక కమీషనర్,జిల్లా ఎస్పీ లేఖరాయడం జరి గిందన్నారు.నెల్లూరు కార్పొరేషన్ చెందిన స్థలంలో ఎవరైతే ఆక్రమించి ఉంటే వెంటనే ఆ ఆక్రమ ణకుతొలగించి కార్పొరేషన్ స్వాదీనం చేసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కందిరాజు సుబ్బరాజు,యోగానంద్,శ్రీనివాసులురాజు,అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు పంటపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్

ముత్తుకూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త రాష్ట్రవ్యాసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,బిజేఎస్ మండల కన్వీనర్‌నెల్లూరు శివప్రసాద్ సూచనల మేరకు సోమవారం పంటపాలెం గ్రామంలో మానమ్మనం నువ్వే జగన్ కార్యక్రమంజరిగింది.ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంకి తమ పూర్తి మద్దతు తెలిపుతూ సీఎం స్టిక్కర్లు వారి ఇంటికివారి ఫోన్‌కి వేసుకోవడం జరిగింది.జగన్ శాశ్వత సీఎంగా కాకాణి శాశ్వత శాసనసభ్యులుగా ఉంటారని ప్రజలుకోరారు.ఈ కార్యక్రమంలో పంటపాలెం సర్పంచ్ ఆలపాక శ్రీనయ్య,ఉపసర్పంచ్ తిన్నెలవూడి బ్రహ్మానందం,పార్టీనాయకులు పార్లపల్లి రామచంద్రారెడ్డి,దువ్వూరు సురేష్‌రెడ్డి,పోలూరు లలిన్,పంటపాలెం సచివాలయ కన్వీనర్‌మాదినేని ప్రభాకర్‌నాయుడు,గృహసారథులు శ్రీనివాసులు,శ్రీకాంత్,వాలంటీర్లు సురేంద్ర,ప్రసన్న మొదలైనవారు పాల్గొన్నారు.

జగననే్న మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు సిటీ,ఏప్రిల్10,ప్రభాతవార్త నెల్లూరు నగరంలో 54వ డివజన్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర మాన్ని శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అలీనగ ర్,జనార్ధన్‌రెడ్డికాలనీ,తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం 101వ రోజు కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఇంటింటికి తిరిగి వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమపథకాలను గురించి వివరించారు.స్థానిక సమ స్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు.నగర నియోజకవర్గంలోనిప్రతి డివిజన్ కార్పొరేటర్లు,సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు ప్రతి గడపకు వెళ్తూ ప్రజలతో మమేకయ్యేకార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్.సఫియాబేగం,నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు జమీర్,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు సిటీ,ఏప్రిల్10,ప్రభాతవార్త నెల్లూరు నగరం 44వ డివిజన్ శిఖరంవారి వీధిలోని జుమ్మామసీదు లో పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగాఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో నగరశాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.డిప్యూటీ మేయర్ఎం.డి.ఖలీల్‌అహ్మద్,కార్పొరేటర్లు నీలి రాఘవరా వు,షేక్.కరిము ల్లా,వేలూరు మహేష్,తదితరులు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నూతన ఎస్.ఐగా విజయ్‌శ్రీనివాస్

వరికుంటపాడు,ఏప్రిల్10,ప్రభాతవార్తఃవరికుంటపాడు నూతన ఎస్.ఐ గా విజయశ్రీనివాస్ సోమవారం భాద్యతలు చేపట్టారు.ఆయన నెల్లూరు వి.ఆర్ నుంచి బదిలీపై ఇక్కడికిరాగ ఇక్కడ ఎస్.ఐగా విధులు నిర్వ హిస్తున్న బి బాలమహేంద్రనాయక్ కావలి ఒకటవ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.బాలమహేంద్రనాయక్ బదిలీ కావడంతో మండలంలో ప్రజలు అవాక్కుకు గురయ్యారు.

10వ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థికి స్వల్ప అస్వస్థత

బిట్రగుంట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త మండల కేంద్రమైన కప్పరాళ్ళతిప్పలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థి సంతోష్‌కు స్వల్ప అస్వస్థత కలిగింది. విశ్వనాధరావుపేట పంచాయతీకి చెందిన ఈ విద్యార్థి అస్వస్థతకు గురి కావడంతో వెంటనే వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి తిరిగి పరీక్ష రాసేందుకు సన్నుదలయ్యేలా కృషి చేశారు.దీంతో విద్యార్థి పరీక్ష పూర్తి చేయడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.

చేజర్ల ఎంఇఒగా దిలీప్‌కుమార్

చేజర్ల, ఏప్రిల్10ప్రభాతవార్త: చేజర్ల మండల విద్యాశాఖాధికారిగా బుచ్చి ఎంఇఒ ఎం.దిలీప్‌కుమార్‌ను పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చేజర్ల మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న పంచాగ్నుల కళాధర్ మెడికల్ లీవ్‌లో వెళ్ళడంతో చేజర్ల ఎంఇఒ స్థానం ఖాళీ ఏర్పడింది. దీంతో బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖాధికారి ఎం.దిలీప్‌కుమార్‌కు పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చి చేజర్ల ఎంఇఒగా నియమించారు.